21/5/2010

# ఓర్నాయనో... వర్షాకాలమొస్తోంది!



వర్షాకాలం మొదలైందంటే గొర్రెల కాపరుల గు
ండెలు గుభేలంటాయి. కారణం... తొలకరి వాన
లు పడిన వెంటనే జీవాలకు ప్రాణాంతకమైన
చిటుకు రోగం వస్తుంది. ఎటువంటి ముందస్తు
లక్షణాలు కన్పించకుండానే వచ్చి పడే ఈ రోగం
బారిన పడి గొర్రెలు చనిపోతుంటాయి. రాష్ట్రం
లోని అన్ని ప్రాంతాల్లో, అన్ని జాతుల గొర్రెలకూ
ఈ వ్యాధి సోకుతుంది.

చిటుకు వేసేంతలోనే గొర్రెలు చనిపోతాయి కాబట్టి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో ఈ వ్యాధిని
చిటుకు రోగం అని అంటారు. ఈ వ్యాధి సోకితే ఆకాశం నుండి పిడుగు పడినట్లుగా గొర్రెలు అక
స్మాత్తుగా చనిపోతాయి. అందువల్ల దీనిని రాయలసీమ గొర్రెల కాపరులు 'నెత్తిన పిడుగు' వ్యాధి
అని పిలుస్తారు. వర్షాలు పడిన తర్వాత కొత్తగా వచ్చే గడ్డి తిని గొర్రెలు మరణిస్తాయి కాబట్టి దీనిని
గడ్డి రోగం అని కూడా అంటారు.

ఎలా వస్తుంది?
గొర్రెలకు చిటుకు రోగం సూక్ష్మజీవుల కారణంగా వస్తుంది. తొలకరి వర్షాలు పడిన తర్వాత కొత్త
గా మొలిచే గడ్డిని తిన్న గొర్రెలకు కూడా ఈ వ్యాధి సోకుతుంది. అది ఎలాగంటే... వ్యాధి కారక
సూక్ష్మజీవులు కొత్తగా మొలిచే గడ్డి పైన చేరి వర్షాకాలంలో వృద్ధి చెందుతాయి. అనంతరం ఆ
గడ్డిని తిన్న గొర్రెల శరీరంలో ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. జూన్, జూలై నెలల్లో ఈ వ్యాధి ఎక్కువ
గా సోకుతుంది. వలస పోయే గొర్రెలకూ, సంవత్సరం వయసున్న గొర్రెలకూ ఈ వ్యాధి ఎక్కువగా
వస్తుంది.

లక్షణాలు
ఈ వ్యాధి సోకిన గొర్రెల్లో ముందుగా ఎలాంటి లక్షణాలు కన్పించవు. హఠాత్తుగా చనిపోతుం
ఈ వ్యాధి సోకిన గొర్రెల్లో ముందుగా ఎలాంటి లక్షణాలు కన్పించవు. హఠాత్తుగా చనిపోతుం
టాయి. చనిపోయే ముందు గిలగిలా కొట్టుకొని, గాలిలోకి ఎగిరి కింద పడి వెంటనే మరణిస్తాయి.
ఈ వ్యాధి ఎక్కువగా ఉదయం, మధ్యాహ్న సమయాలలో వస్తుంది.

ఎలా నివారించాలి?
వర్షాకాలం రాక ముందే మందలోని అన్ని గొర్రెలకూ విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.
ఈ టీకా మందును ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. గొర్రెల మందలో ఈ వ్యాధిని గుర్తించిన
వెంటనే సమీపంలోని పశు వైద్యుని సలహా తీసుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి. తొలకరి వర్షా
లకు మొలిచిన, వాడిపోయిన లేత గడ్డిని గొర్రెలకు మేపితే ఈ వ్యాధి ఎక్కువగా సోకుతుంది కనుక
ఆ గడ్డిని ఎక్కువగా మేపకూడదు. వ్యాధి సోకిన మందను ఇతర మందల నుండి వేరు చేసినట్ల
యితే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు.

చికిత్స
వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే స్థానిక పశు వైద్యుని పర్యవేక్షణలో యాంటీ బయటిక్ మం
దుల్ని ఇంజక్షన్ల రూపంలో కానీ లేదా నీటిలో కలిపి కానీ ఇవ్వాలి. వ్యాధి సోకిన గొర్రెల్ని వెంటనే మ
ంద నుండి వేరు చేసి చికిత్స చేయిస్తే కొన్ని జీవాలనైనా కాపాడుకోవచ్చు.

డాక్టర్ డి.సుధీర్, డాక్టర్ ఎం.ఎస్.ప్రసాద్ డాక్టర్ సి.ఆర్.త్యాగరాజ్
కృషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి, హైదరాబాద్

ఈ విషయాలు గుర్తుంచుకోండి...
చిటుకు వ్యాధి క్లాస్ట్రీడియం జాతి సూక్ష్మజీవుల వల్ల సంక్రమిస్తుంది. బలిష్ఠంగా, ఆరోగ్యవంతంగా
ఉన్న గొర్రె పిల్లలకు, లేత వయసు కలిగిన జీవాలకు ఎక్కువగా సోకుతుంది. ఈ వ్యాధి సోకితే గొ
ర్రెలు కడుపును కాళ్లతో తన్నుకుంటాయి. గొర్రెలు కడుపు నెప్పితో, కడుపు ఉబ్బరంతో బాధపడ
తాయి. పారుడు నల్లగా దుర్వాసనతో కూడి ఉంటుంది. నోటి నుండి నురగ వస్తుంది. కొన్ని
జీవాల్లో ఫిట్స్ లాంటి లక్షణాలు కూడా కన్పిస్తాయి. గొర్రెలు గుండ్రంగా తిరుగుతూ కుప్పకూలి
పోతాయి. చనిపోయే ముందు నీరసంగా కన్పిస్తాయి. చనిపోయిన గొర్రెల్ని కోసి చూస్తే మూత్రపిం
డాలు మెత్తబడి ఉంటాయి. గుండె పొరల పైన పొట్ట మీద, చిన్న ప్రేవు మొదటి భాగంలో, ఊపి
రితిత్తుల పైన రక్తస్రావాలు ఉంటాయి. పొట్టలో, ప్రేవుల్లో ఆకుపచ్చ ద్రవం కన్పిస్తుంది.

పశు వైద్యుని సలహా మేరకు గొర్రె బరువును బట్టి ఆక్సిటెట్రాసైక్లిన్ మందు ఇవ్వాలి. 100 మిల్లీ
లీటర్ల నీటిలో 50 మిల్లీగ్రాముల పొటాషియం పర్మాంగనేట్ కలిపి తాగించాలి. ఈ వ్యాధి నివార
ణకు టీకా మందు ఉంది. చర్మం కింద 2.5 మిల్లీలీటర్ల మందు ఇవ్వాలి. మూడు నెలల వయసు

నిండిన గొర్రె పిల్లలకు నట్టల మందు తాగించిన తర్వాత మొదటిసారి టీకా మందు ఇప్పించాలి. ఆ తర్వాత 15 రోజులకు బూస్టర్ డోస్ వేయించాలి. తర్వాత ప్రతి సంవత్సరం మే మాసంలో లేదా జూన్ మొదటి వారంలో క్రమం తప్పకుండా టీకా మందు ఇప్పిస్తుండాలి.

ఎప్పుడైనా పీడించే 'బద్దె పురుగు'

మూడు నుండి ఆరు నెలల వయసున్న గొర్రె పిల్లలకు బద్దె పురుగు వ్యాధి సోకుతుంది. ఇది ఏ కాలంలోనైనా రావచ్చు. అంతర పరాన్న జీవులు పచ్చిక బయళ్లలోని గడ్డి ద్వారా గొర్రెల కడుపులో ప్రవేశించి చిన్న ప్రేవుల్లో పెరుగుతాయి. దీంతో గొర్రె పిల్లల్లో పెరుగుదల క్షీణిస్తుంది. మందలోని కొన్ని పిల్లలు వెంటవెంటనే చనిపోతుంటాయి. వ్యాధికి గురైన గొర్రెలకు విరేచనాలు అవుతాయి. విరేచనాలలో తెల్లని కణుపుల వంటి బద్దె పురుగుల కణాలు కన్పిస్తాయి. వ్యాధి లక్షణాలు గమనించగానే నిక్లోసమైడ్ అనే మందును పశు వైద్యుల పర్యవేక్షణలో వాడాలి. ముందు జాగ్రత్తగా ప్రతి నెలా కొన్ని గొర్రె పిల్లల పేడను సేకరించి పశు వైద్యునిచే పరీక్ష చేయించాలి. గొర్రెలు బలహీనపడకుండా మందులు, టానిక్కులు వాడాల్సి ఉంటుంది.